REGD. NO. M. 3152

14-8-53 శుక్రవారం

ESTD: 1930

జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక |
|---|---|---|
| 25 | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | 33 |


## రామచంద్రపురం ఎన్నిక

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం ఉపయెన్నిక 16 తేది పోలింగు జరుగబోతున్నది. ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టు, స్వతంత్ర అభ్యర్థులు పోటీచేస్తున్నారు. ఇందులో కమ్యూనిస్టు - హత్యలు, దోపిడ్లుజరిపి జైలునుండి తప్పించుకొని ఎన్నికకొరకు బయటపడ్డ వ్యక్తి. అతనికి ఓటుచేయడం హత్యలను ప్రోత్సహించడమే కాగలదు. స్వతంత్రఅభ్యర్థి పాత కాంగ్రెస్‌వాది. అతనిని కాంగ్రెస్‌గూడా బలపరచడంలేదు. కావున కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు, తదితరపక్షాలు బలపరచే రామచంద్రరాజుగారికి ఓటుచేయడమే యుక్తము. ఈ తారతమ్యాలను ఆ నియోజకవర్గ ఓటర్లు గుర్తింతురుగాక!

# ఆంధ్రరాజకీయాలలో కులతత్వాల ప్రసక్తి కూడదు

## ఇలాంటి ప్రచారాలవల్ల ఎవ్వరికీ లాభంలేదని గుర్తించవలెను

ఆంధ్రరాజకీయాలలో కులతత్వాల ప్రసక్తి వస్తుండడం శోచనీయం.

ఎవరో కొందరు స్వార్థపరులు, తమస్వార్థం కొరకు ప్రేరేపించే యిలాంటి తత్వాలు, ఆంధ్రరాజకీయాలలో ఎడతెగని చిచ్చుపెట్టగలవని వూహిస్తున్నట్లులేదు.

విజయవాడ - గుంటూరు రాజధాని కావాలని ఆందోళన చేసేవారందరూ ఒకకులంవారని, కర్నూలు నిర్ణయాన్ని బలపరచేవారు మరో కులానికి చెందినవారని భావించడంలో ఎంత పొరపాటు, అమాయకత్వమువుందో చూడండి. పొరపాటు, అమాయకత్వంతో యిలాంటి విషప్రచారం చేస్తున్నారనుకొనుటకువీలులేదు. అలాంటివారు బుద్ధిపూర్వకంగానే, రానున్న దానివిష పరిణామాలు తెలిసే యిలాంటి ప్రచారం చేస్తున్నారేమోనని భావించవలసివస్తుంది.

అటు కర్నూలనుగాని, యిటు విజయవాడనుగాని ఒక్కొక్క ప్రత్యేకకులంవారే బలపరచడంగాని, ఆందోళన చేయడంగాని జరగడం లేదుగదా! దానిని, దీనిని బలపరచేవారిలో అన్ని కులాలు, అన్ని వర్గాలవారున్నారు గదా! అలాంటప్పుడు యిలాంటి నీచప్రచారానికి కొందరు ఒడిగట్టడం శోచనీయం.

అట్లనే కాళహస్తి నియోజకవర్గంలో యిరువురు అభ్యర్థులుమాత్రం పోటీచేస్తున్నారు. ఒకరు ఒక కులానికి, యింకొకరు మరొక కులానికి చెందినవారు. వారు ఎంతవరకు కులప్రాతిపదికగా ఎన్నికల ప్రచారంగావించుకుంటున్నారో మాకు తెలియదు. ఆవిధంగా ఏ అభ్యర్థి చేసినా తీవ్రంగా నిరసించవలసిందే. అలాంటివారు రాజకీయాలకు తగరు.

కాని ఆయా అభ్యర్థులను బలపరచేవారు, ఆ అభ్యర్థుల కులానికి చెందినవారైనంత మాత్రాన, వారికి ఆ కులతత్వాన్ని ఆపాదించడం నీచంగావుంటుంది. కాంగ్రెసేతర అభ్యర్థిని బలపరచడం ఒకరికి [illegible] అంగీకారంకాదనుకోండి అంతమాత్రాన కాంగ్రెసు అభ్యర్థి కులానికి చెందినవాడని, అతని వర్గానికి చెందినవాడని, అతని కులపక్షపాతి అని నిందించడం ఎంత యుక్తంగావుంటుందో, కాంగ్రెసు అభ్యర్థిని బలపరచడం ఏ పరిస్థితుల్లోనూ యిష్టంలేక స్వతంత్ర అభ్యర్థిని బలపరచేవారికి ఆ తత్వాన్ని అంటగట్టడం అంత సంకుచితంగానేవుంటుంది.

ఎవరో కొందరు ఓటర్లలోనో, మరికొందరిలోనో అలాంటిసంకుచిత తత్వం వుండకుండా వుంటుందని చెప్పలేము. అంతమాత్రాన దానిని విస్తృతపరచి, అందరిపై ఆనింద వేయడం తగదని మాభావం.

రాజకీయాలలో ఎక్కడ ఆకులతత్వమున్నా

● కొరవ 6 వ పేజీలో

కాళహస్తి ఎన్నికలో ***

## సంజీవరెడ్డిగారిని బలపరచవలసిన అవసరం

దేశక్షేమదృష్ట్యా మతాతత్వాలు, కులాభిమానాలు, వ్యక్తిగతకక్ష్యలు, పెద్దచిన్న తారతమ్యాలు అన్నీ మరచిపోండి.

ఆంధ్రదేశంలో కమ్యూనిస్టు శాసనసభ్యుల ప్రాబల్యం హెచ్చుగా వున్నది గనుక కాంగ్రెసును బలపరచి ప్రజాసోషలిస్టు, లోక్‌పార్టీని కాంగ్రెసుతో చేతులు కలిపేట్టుచేసి సుస్థిర మంత్రివర్గాన్ని ఏర్పరచి సుపరిపాలన సాగేటట్లు చూడవలసియున్నది.

వైవిధ కార్యక్రమం నడవాలంటే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవ రెడ్డిగారిని గెలిపించడం శతవిధాల, లక్షవిధాల, కోటివిధాల అవసరం. ఇది జరుగకుండాపోతే కమ్యూనిస్టుల వుద్దేశ్యం నెరవేరి అన్ని పార్టీలు భిన్నాభిన్నమైపోయి, కమ్యూనిస్టుల ప్రాబల్యం హెచ్చి దేశం నానాభీభత్సమై కొత్త రాష్ట్రావతరణ అభాసమై ఇతర భాషాప్రయుక్త రాష్ట్రవుద్యమాలకుకూడా భంగమై, విశాలాంధ్ర రాష్ట్ర కృషికూడా అంతమైపోతుంది.

స్వపరిపాలనదృష్ట్యా:- కాళహస్తి నియోజకవర్గంవారు స్వపరిపాలనదృష్ట్యా చూచినా గత సభ్యుడు అద్దూరి బలరామిరెడ్డిగారు నామ నిషానీలేని, ఏపార్టీవాడూ కాని, కమ్యూనిస్టుల తోకపెంపుడు తిరిగె, వారిచేతబలపరచబడిన సుబ్బరామానాయుడిగారంటే సంజీవరెడ్డిగారి ఎన్నిక ఎన్నోవిధాల రైతాంగానికి వుపకరిస్తుంది. నీటివసతులు లేక పంటలుపండక నానాటికి క్షీణించిపోతున్న కాళహస్తి తాలూకావారు ఒకగొప్ప వ్యక్తి ప్రాబల్యంతో ముందుకురావలసియున్నారు. నెల్లూరు జిల్లావారు సోమశిల ప్రాజెక్టునుగూర్చి ఆందోళనచేస్తున్నారు. రంగాగారి ఆశీర్వాదంకూడా దీనికివున్నది. సోమశిలప్రాజెక్టులో కాళహస్తి తాలూకాకూడా తప్పక చేరవలసియుంటుంది. గోపాలరెడ్డి, బెజవాడరామచంద్రారెడ్డిగారలుకూడా యీ ప్రాజెక్టు విషయంలో పార్టీభేదంలేకుండా పనిచేస్తున్నారు. ఈసందర్భంలో సంజీవరెడ్డిగారి పలుకుబడి కూడా యీప్రాజెక్టుకు తోడ్పడుతుందంటే కాళహస్తి తాలూకావారి అదృష్టం చెప్పతరము గాదు. ఈప్రాజెక్టు యీనాడుగాకపోయినా వచ్చే పంచవర్ష ప్రణాళికలోనైనా చేరుతుంది. సోమశిల ప్రాజెక్టు నీరును స్వర్ణముఖిలోను కాలువలోను ప్రవేశపెట్టిన కాళహస్తి నాయుడుపేట తాలూకాలు సమృద్ధిగా పండగలవు.

● కొరవ 6 వ పేజీలో


## శ్రావణ మాసంలో ముహూర్తం కుదిరిందా?

ఇక ఆలస్య మెందుకు?

మన్నిక - నాణ్యము
మనసుకు - తృప్తి

వివాహ వస్త్రములు

సరసమైన - ధర
వివిధ - రకాలు

అన్నీ కలవు రాండి.

అగస్టు 15 స్వాతంత్ర్యదిన సందర్భమున మా అభిమానులకు మా అభివందనములు

రాయవరపు శంకరయ్య & సన్సు, ట్రంకురోడ్డు-నెల్లూరు

# కర్నూలును బలపరుస్తూ నెల్లూరు కౌన్సిల్ తీర్మానం

నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం 7 తేది శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది 21 మంది కౌన్సిలర్లచేత విజయవాడ రాజధానిగా ఉండాలని పెట్టించిన సందర్భములో దాని పునఃపరిశీలన కొరకు యీ అత్యవసర సమావేశం ఏర్పాటుచేయబడింది.

అసలు కాంగ్రెసుపార్టీ సభ్యులచేత సంతకం పెట్టించడంలో కొందరిని మోసపుచ్చారని చెప్పకలసి వుంది. కాలసరస్వతమ్మగారివద్దకు పోయి యీతీర్మానాన్ని కౌన్సిల్లో ప్రవేశపెడతాము అనిచెప్పి సంతకము పెట్టించుకున్నారు. అట్లానే మహబూబ్ ఖాన్ వద్ద సుబ్బారెడ్డిగారు దీనికి అనుకూలుడని - పార్టీ ప్రమేయం లేదని చెప్పి చేవ్రాలు చేయించారు. అంతమాత్రాన ఆ సభ్యులు సంతకాలు పెట్టడం సమర్థించలేమనుకోండి! అసలు యీసంతకాలు పెట్టించినవారు చేసిన ఒక పోకిరితనం చూడండి. ఛైర్మన్ సుబ్బారెడ్డి టవునులోలేడని, వచ్చినవెంటనే ఆయనా సంతకం పెడతాడని ప్రకటించారు. ఇంతకంటే దుర్మార్గం వుంటుందా? అందువల్లనే ముందు సంతకాలు పెట్టినవారుకూడా తమ పొరపాటును గుర్తించి, మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని జరుపవలసిందిగా కోరారు.

7 తేది సమావేశంలో జూన్ 25 తేది ఆంధ్ర శాసనసభ్యులు చేసిన నిర్ణయాన్ని (కర్నూలును) బలపరుస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు.

వైస్‌ఛైర్మన్ మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ పార్టీప్రశ్న వచ్చినపుడు అందరూ దానికి బద్ధులు కావలసింతేనని, అందువల్ల తీర్మానాన్ని బలపరచవలసిందిగా కోరారు.

తీర్మానానికి నిరసనగా కమ్యూనిస్టుసభ్యులు తేకె రామప్ప - రహంతుల్లా - గంటా ఆవులయ్య గారలు బయటకు వెళ్ళిపోయారు.

ఒక్క కేలూరు సుబ్బరామయ్యగారుతప్ప, తక్కిన 18 మంది తీర్మానాన్ని బలపరచారు. తీర్మానం ఆమోదించబడింది ఛైర్మన్‌తోకూడా మొత్తం 23 మంది సమావేశానికి హాజరయ్యారు. అయిదుమంది తటస్థంగా వున్నారనడంలో యదార్థంలేదు. తీవిజనశేడి తీవకృష్ణ తటస్థం అలాంటే ప్రశ్న ఎక్కడవస్తుంది?

ఈసమావేశానికి ముందు రామప్ప, పరమారు రామకోటయ్యగారలు సంతకాలు పెట్టిన కాంగ్రెస్ సభ్యులవద్దకుపోయి 7 తేది కౌన్సిల్ మీటింగుకు రావద్దని చెప్పారట. అప్పటికొస్తే గల్లా జరుగుతుందని బెదిరించారటకూడా. జనకాంబకావిధంగా చెప్పారటగాని, ఆమెమాత్రం హాజరైంది. కాలసరస్వతమ్మగారివద్దకుపోగా కౌన్సిల్‌లో ప్రవేశపెడతామని సంతకం చేయించుకొని, పత్రికలకు పంపిన మోసానికి నిరసనను తెలియచేసిందట. రామకోటయ్యగారు రాజధాని విషయమై

(●రెండవ పేజీ 4 వ కాలంలో)



శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారి కుమార్తె సౌభాగ్యవతి సత్యవాణికి, శ్రీ మద్ది సుదర్శనంగారికుమారుడు రంగనాధకాయికి, మద్ది సుదర్శనంగారి కుమార్తె సౌభాగ్యవతి ఇందిరకు, శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావుగారి సోదరుడు సూర్యనారాయణమూర్తికి గత 5 వ తేది విరూరా సూరులో వివాహం జరిగినప్పటిచిత్రం.

# చెంగల్పట్టుజిల్లాలోని తెలుగుప్రాంతాలు

## విడువవద్దని నాయకులకు, శాసనసభ్యులకు ఇ. వేణుగోపాలరెడ్డి విజ్ఞప్తి

చెంగల్పట్టు జిల్లాలో ఏడుతాలూకాలలో 1000 గ్రామాలలో తెలుగువారు స్థిరనివాస మేర్పరచుకొని యున్నారు. కాని ముఖ్యంగా 700 గ్రామాలలో ఆంధ్రులే అధికసంఖ్యాకులుగా వున్నారు. 600 గ్రామాలలో నూటికి 60 వంతులు ఆంధ్రులున్నారు. వీటిలో 200 గ్రామాలు మదరాసునకు దక్షిణభాగమున వున్నవి. మధ్యన మదరాసు నగరముంది. కావున ఆ 200 గ్రామాలు ఆంధ్రరాష్ట్రంలో చేరేందుకు వీలులేదు.

నెల్లూరు, చిత్తూరుజిల్లాల నానుకొని మద్రాసుకు వుత్తరాన 5 లక్షల జనాభాగల తిరువళ్లూరు, పొన్నేరి తాలూకాలున్నవి. ఈ రెండు తాలూకాలలో నూటికి 55 వంతులు ఆంధ్రులు నివసించుచున్నారు. వందల సంవత్సరాల క్రిందటే ఆంధ్రులు స్థిరనివాసమేర్పరచుకొని యున్నారు, యిప్పటి చరస్థిరాస్థులు నూటికి 80 వంతులు ఆంధ్రులవి. ఈతాలూకాలలో 500 గ్రామాలలో నూటికి 60 మంది తెలుగు వారున్నారు. 400 గ్రామాలలో నూటికి 75 వంతులూ, 250 గ్రామాలలో నూటికి 100 వంతులు ఆంధ్రులున్నారు.

ఇప్పటు ఊత్తుకోట, ఆరణి, సత్యవేడు లోవున్న హైస్కూల్లలో నూటికి 78 మంది విద్యార్థులు తెలుగులోవిద్యనభ్యసించుచున్నారు. రిజిస్ట్రేషన్ ఆఫీసులలోకూడ తెలుగుభాష నుపయోగిస్తున్నారు. తమిళభాష ప్రమేయం లేనేలేదు. ఓటరుల లిస్టులుకూడ తెలుగులోనే వ్రాయబడి ప్రచురించబడినవి.

పరిహద్దు నిర్ణాయక సంఘము నియమింపబడులోగా ఆంధ్రనాయకులు ఈ తాలూకాలలో సంచారం చేయవలసియుంది. తమ భావి అభ్యుదయము కొరకు ఆంధ్రరాష్ట్రమువంటే గలదని కావున తాముకూడా ఆంధ్రరాష్ట్రములో చేరాలని చెంగల్పట్టుజిల్లాలోని ఆంధ్రులు వువ్విళ్ళూరుచున్నారు.

## మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

[రెండవకాలం తరువాయి]

మహోపన్యాసం చేయబోగా అవసరంలేదని తిప్పికంపారట.

7 తేది కౌన్సిల్ సమావేశంలో కర్నూలు తీర్మానం ప్రవేశపెట్టబోతున్నారని, కావున ప్రజలందరూవచ్చి ఓట్లడి వేయవలసిందిగా టవునంతా టాంటాం వేయించారు. కాని రామప్ప మనుషులు పదిమందితప్ప, ఎవ్వరూ రాలేదు కేండి!

—మా. వి.

## కూలినాలిలేని మైకా కార్మికులు

ఢిల్లీ ప్రభుత్వం పనిపాటులులేని మైకా కార్మికులకు నిరుద్యోగ కాలంలో జీవనభృతిని కల్పించుటకు ఒక చట్టాన్ని తయారుచేయనుందని రెండు మాసములలో తయారై రావచ్చునని భారత ప్రభుత్వం లేబరు మంత్రితో శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు మాట్లాడినపుడు తెలియవచ్చినది.

మైకా గనుల ప్రాంతాలలోవుండే కూలీల విద్యార్థులకు వుచితంగా భోజన వసతులు కలిగించే హాస్టళ్లను నిర్మించవలెనని రాఘవయ్యగారు కలెక్టరు గారికి వ్రాసిరి. ఈనెల 19-8-53 తారీఖున జరుగనున్న మైకా కార్మికుల సలహా సంఘ సమావేశంలో ఈ విషయాన్ని చర్చకు తెచ్చుటకు అంగీకరించి రాఘవయ్యగారిని ఆ సమావేశమునకు ఆహ్వానించారు. ఈ హాస్టళ్లకు కేంద్రప్రభుత్వం సహాయంకూడా లభించగలదని తెలియుచున్నది.


*Full Stock*

★ ★ ★

చూచినదల్లా కొనాలి
అదే మా ఆదర్శం

- బెంగుళూరు
- బెనారస్
- ప్యారిస్
- షిఫాన్
- మైసూర్
- బెంగాల్
- కొళయిగాల్
- వరయూర్

అన్నీ స్టాకుమీదస్టాకు వచ్చింది. రారండి!

లక్ష్మీ స్టోర్సు : నెల్లూరు



పెండ్లి పత్రికలు

★

మీకు ఎచ్చటా లభించని క్రొత్త డిజైనులలో పెండ్లిపత్రికలు మావద్ద వున్నవి. అందమయిన పత్రికలు — ఆకర్షణీయమైన ముద్రణ - సమయానికి అందుబాటు - సరసమైన రేట్లు. ఒక్కసారి విచ్చేయండి.

★

జమీన్‌రైతు ప్రెస్

170, తిప్పరాజువారివీధి

నెల్లూరు.

ఫోన్ : 54


Edited, Printed and Published by N. Sree Rama Murthy, at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St., Nellore.